# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 15 | జులై | 2023 | పేజీలు : 6




## కియా మోటార్స్ లో న్యూ సెల్టాస్ కారును

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి



**నల్గొండ, జూలై 14( మనం న్యూస్ ) :** నల్గొండ పట్టణం లో మర్రిగూడా బై పాస్ దగ్గర కియ షోరూం లో సరికొత్త వెరీయేషన్స్ తో వచ్చిన నూతన న్యూ సేల్ టాస్ కార్ ను ప్రారంభించిన నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో సరికొత్త మోడల్ లో కారు రావడం హర్షణీయమని అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ జేరిపోతుల అశ్విని భాస్కర్ గౌడ్ , మర్రి శ్రీను, మెందు చంద్రశేఖర్ రెడ్డి, ఏమిరెడ్డి నితిష్ రెడ్డి, జలందర్ రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలు గర్భిణీ స్త్రీలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**భువనగిరి, జూలై 14 (మనం న్యూస్):**
బాలింతలు, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. శుక్రవారం నాడు బండసోమారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన శుక్రవారం సభలో ఆమె పాల్గొని బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభలు నిర్వహిస్తున్నామని, తల్లి బిడ్డల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని, బాలింతలు గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, ఆకు కూరలు, పప్పు దినుసులు, పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని, మీరు మంచిగా, ఆరోగ్యంగా ఉంటేనే మీ కుటుంబం కూడా క్షేమంగా ఉంటుందని అన్నారు. సాధారణ ప్రసవాల వలన పూర్తి ఆరోగ్యంతో ఉండవచ్చునని, తద్వారా తాను ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పిల్లలను మంచిగా సంరక్షించుకోవచ్చునని, సాధారణ డెలివరీలకు ప్రయత్నం చేయాలని, తద్వారా పుట్టిన శిశువుకు ముర్రుపాలు ఇచ్చేందుకు వీలు కలుగుతుందని, మంచి ఆరోగ్య వ్యవస్థ ఏర్పడుతుందని, అలాగే తల్లులు కూడా త్వరలోనే పనులు చేసుకోవచ్చని అన్నారు. మంచి ఆహారపు అలవాట్లను తెలుసుకొని పాటించాలని, వ్యాయామాలు, నడక పాటించాలని, గర్భిణీ మొదలుకొని బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు ఐరన్, కాల్షియం టాబ్లెట్లు వేసుకోవడం వలన బిడ్డకు రక్తహీనత రాకుండా కాపాడబడుతుందని, ఆల్బెండజోళ్ళు మాత్రలు వాడడం వలన నులిపురుగుల నివారణ జరిగి పోషకాహార లోపం నివారించబడుతుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళలందరూ ఆరోగ్య పరిక్షలు చేయించుకోవాలని, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, కెసిఆర్ కిట్లను వినియోగించుకోవాలని తెలిపారు. మన ఆరోగ్యానికి ఆహారంతో పాటు పరిసరాల శుభ్రత, చేతుల శుభ్రత ముఖ్యమైనవని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ వలన ప్రతి గర్భిణీ తన గర్భవతి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మగ బిడ్డ అయినా ఆడ బిడ్డ అయినా ఒకటే అని, ఇద్దరు బిడ్డలు చాలని, పిల్లల అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదని తెలియజేస్తూ పిల్లల చేతికి మొబైల్ ఫోన్లు ఇవ్వవద్దని, అలాగే బిడ్డకు ఇష్టమైన ఆహారమని చెప్పి చిరుతిళ్లు తినిపించకూడదని, అవి అనారోగ్యానికి దారితీస్తాయని, ఇంట్లో తయారు




చేసిన ఆహార పదార్థాలు ఇవ్వడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉంటారని, ఆహారంలో అధిక మోతాదులో ఆకుకూరలు పండ్లు కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేయబడిన ఆరోగ్య మహిళా కేంద్రాలలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శుక్రవారం సభలో గ్రామ సర్పంచ్ పద్మ, వార్డ్ సభ్యులు, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్లు వైదేహి, ఊర్మిళ, అంగన్వాడీ టీచర్, బాలింతలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు రైతాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు

### –రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి లాంటి వాళ్లకు వ్యవసాయం అంటే ఏంటో తెలియదు
### – శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ, జూలై 14( మనం ప్రతినిధి ) :** కాంగ్రెస్ నాయకులు రైతాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్ కారణం అంటున్న రేవంత్ రెడ్డి మాటలు శుద్ధ అబద్ధం. అసలు అప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నడో తెలియదు.అప్పుడు విద్యుత్ చార్జీలు పెంచుతామంటే కేసీఆర్ గారు చంద్రబాబు నాయుడుని వ్యతిరేకించారు.



ఆ విషయం అందరికి తెలుసు.రేవంత్ రెడ్డి ఆరోపణలను ఎవ్వరు నమ్మరు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతులకు వ్యతిరేకమే . తెలంగాణలో ఎక్కడైనా పంట పొలాలు ఎండినయా?, చెప్పు రేవంత్. సబ్ స్టేషన్ లల్లో ధర్నాలు చేసారా..?ఈ 9 ఏళ్ల కేసీఆర్ గారి పాలనలో బ్రహ్మాండంగా కరెంట్ అందుతుంది.తెలంగాణ సస్యశ్యామలం అయ్యింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని రంగాలకు 24 గంటలు విద్యుత్ అందుతున్న మాట వాస్తవం కాదా?కరంట్ కొనుగోళ్ళల్లో కుంభకోణం జరుగుతుంది అన్న మాట హాస్యాస్పదంగా ఉన్నది.ప్రైవేట్ సంస్థల నుంచి కొనుగోలు చేయడమే లేదు ప్రభుత్వ సంస్థ అయిన యన్. యల్ .డి .సి నుండే కొనుగోలు చేయడం జరుగుతుంది.అలాంటప్పుడు కుంభకోణం ఎలా జరుగుతుంది.రేవంత్ రెడ్డి గుడ్డ ..

3లో...

## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### –మద్యం తాగి వాహనాలు నడపరాదు.. –అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు

**నల్గొండ, జూలై 14( మనం ప్రతినిధి) :** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని అడిషనల్ ఎస్పీ గారు అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణంలోని డ్రైవర్లు కు సి.పి.ఆర్ మరియు రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహన దారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్ కి గాని డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పటల్ కి తరలించి ప్రాణాలను కాపాడాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు అకస్మాత్తుగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రధమ చికిత్స గా ప్రతి వాహన చోదకులు సి.పి.ఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సి.పి.ఆర్ పైన మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణా ద్వారా అవగాహన పెంచుకొని కనీసం 10 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వాహన చోదకులు వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రత పైన అవగాహన ఉండాలని, లైసెన్స్,



ఇన్సూరెన్స్ తప్పని సరి కలిగి ఉండాలని సూచించారు. ఓవర్ స్పీడ్,హెల్మెట్ లేకుండా ప్రయాణ చేయరాదని,ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం తప్పు అని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి. ఐ శ్రీను, టి.టి. ఐ ఇంఛార్జి ఆర్. ఐ సంతోష్,అఖిఐ జహంగీర్, హెడ్ కానిస్టేబుల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## – మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**అడవిదేవులపల్లి ,జులై 14 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మిర్యాలగూడ నియోజకవర్గ సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన 9వ రోజు సమ్మెకు మద్దతుగా ఆయన హాజరై మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలో 50వేల మంది సిబ్బంది ఉన్నారని పారిశుధ్య కార్మికులు గా స్వీపర్లుగా పంప్ ఆపరేటర్లుగా ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారొబార్ బిల్ కలెక్టర్లగా వివిధ కేటగిరీలో వీధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తు ప్రజల ఆరోగ్యం కాపాడుతుంటే ప్రభుత్వం వారి పట్ల వివక్షత చూపడం తగదని అన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందులందరిని పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరినారు.. ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని,పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమస్ బేసిక్కు 19000/ల వేతనాలు చెల్లించాలని తెలిపారు.జీవో నెంబర్ 60 ప్రకారం స్వీకర్లకు రూ 15,600/లు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్ బిల్ కలెక్టర్లు రూ 19,500/లు నిర్ణయించాలని . కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శిగా నియమించాలని అన్నారు.జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరిలన్నీటిని యధావిధిగా కొనసాగించాలని అన్నారు.విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి పది లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని ఇది అమలు చేసి పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని కోరినారు.ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని 5 లక్షల పెంచాలని అన్నారు.పంచాయతీల్లో ఆదాయం ఉన్న చోట వేతనాల పెంపుకు అనుమతులు ఇవ్వాలని తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసర ప్రాతిపదికన కార్మికుల్ని తీసుకోని ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు చెల్లించాలని అన్నారు.పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా, గ్రాట్యుటి గుర్తింపు కార్డు ఇవ్వాలని,. రోజుకి 8 గంటలు పని దినాలు చేసి, వారంతపు సెలవులు, పండగ సెలవులు జాతీయ అర్జిత సెలవు దినాలను అమలు చేయాలని తెలిపారు ..కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి . గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని కార్మిక చట్టాలు అమలు చేయాలని అన్నారు . వివిధ పంచాయతీలలో కొత్తగా నియమించిన వారికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం చేయాలని కోరినారు . డిపిఓ అనుమతి తర్వాత నియామకాలు చేపట్టి ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సు ఇప్పించాలని అన్నారు.వయసు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించి . రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 5 లక్షలు ఇవ్వాలని అన్నారు.సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇచ్చి . వాటికి నగదు రూపంలో అలవెన్స్ గా చెల్లించాలని తెలిపారు.కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని . పై డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ ప్రతినిధులతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరినారు.తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు గౌతమ్ రెడ్డి మండల నాయకులు జటంగి సైదులు, కుర్ర శివ నాయక్, హనుమంతు, సర్వయ్య, రంగా రాంబాబు, కోటి, రామాంజనేయులు, పాత్య ముని ,నాగ, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలి

## జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి



**మునుగోడు, జూలై 14(మనం న్యూస్):** గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు చలిచీమల యాదగిరి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది చేసే సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టకరం అన్నారు. గత 9 రోజుల నుండి సమ్మె నిర్వహిస్తుంటే గ్రామాల్లో పారిశుధ్యం చేసేది కుంటపడిన ప్రభుత్వానికి కనిపిస్తలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల జాతీయ మాలమహానాడు అధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తమన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లు నెరవేర్చాలని వినతి



**మునుగోడు, జూలై 14 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ సిబ్బంది డిమాండ్లు నెరవేర్చాలని ఎంపీపీ కర్నాటి స్వామీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజులకు గ్రామ పంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి అధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం లో గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్ లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి లక్ష్మయ్య ఎర్రగోని లింగయ్య జలేందర్ విజయ్ శివశంకర్ ప్రవీణ్ ఆండాళ్ సుజాత పద్మ కమలమ్మ కార్మికులందరూ పాల్గొన్నారు.

# గౌడుకొండ్ల( వీ.టి.నగర్ మాల్) మండల కేంద్రంగా ప్రకటించాలి



**చింతపల్లి జూలై 14(మనం న్యూస్):** గౌడుకొండ్ల(వీ.టి.నగర్ మాల్)ను మండల కేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం చింతపల్లి మండల సాధన సమితీ కన్వీనర్ వూరె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో ఏర్పాటు చేసిన విలేకర్లతో శుక్రవారం మాట్లాడారు. మాడ్గుల్మండలంలోని ఇర్విన్ మండల కేంద్రంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రకటిస్తే.....గ్రామ ప్రజలు ఒప్పుకోవడం లేదనిగౌడుకొండ్లను మండల కేంద్రంగా ఆమోదించాలన్నారు. లేని పక్షంలో త్వరలో ఛలో ప్రగతి భవన్‌కు వెళ్లి పెద్ద ఎత్తు న ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంగా అయ్యేంతవరకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలని ఆయన కోరారు. చింతపల్లికీ వెళ్లాలంటే 25 కీలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# దళితులను దగా చేయడానికే దళిత బంధు పథకం

## –అన్నెపర్తి యాదగిరి



**చండూరు, జులై 14 (మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో దళితుడే తొలి ముఖ్యమంత్రి అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తానే గద్దెనెక్కిన కెసిఆర్ తొమ్మిది సంవత్సరాలుగా దళితులను మోసం చేస్తూనే ఉన్నారని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి విమర్శించారు. దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, సబ్ ప్లాన్ నిధులు, అంటూ హామీలకే పరిమితమైన ముఖ్యమంత్రి కేవలం ఓటు బ్యాంకుగా దళిత సామాజిక వర్గాన్ని వాడుకోవడానికే దళిత బంధు పథకం అంటూ మభ్యపెట్టి దగా చేయడమే లక్ష్యమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ప్రయోజనాల కోసం అక్కడక్కడా కొందరికి దళిత బంధు ఇస్తే అక్కడ కూడా స్థానిక శాసనసభ్యులు కమీషన్లు తీసుకుంటున్నారని, అటువంటి వాళ్ళకి మంచిబుద్ధి ప్రసాదించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ రాష్ట్రంలో 18లక్షల దళిత కుటుంబాలలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటి వెంకటేశం, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసాల జనార్దన్ రెడ్డి, కొత్తపాటి సతీష్, ఏనుగు వెంకట్ రెడ్డి, యస్ మోర్చా జిల్లా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు నకిరెకంటి లింగస్వామి, పందుల సత్యం గౌడ్, మన్నెం ప్రవీణ్, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, మాదగోని స్వామి, వేముల పవన్, యస్ సి మోర్చా అధ్యక్షులు ఇరిగి లక్ష్మయ్య, నారపాక మహేందర్, తిరుమణి కృష్ణయ్య, అనిమళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు చేతి కర్రల పంపిణీ



**ఆత్మకూరు(ఎం), జూలై 14 (మనం న్యూస్):** మండలంలోని తుక్కాపురం గ్రామంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని వృద్ధులందరికీ చేతి కర్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మమత మరియు ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్, శ్రీరామ్, శ్రీను, గ్రామ సర్పంచ్ దయ్యాల రాజు, ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడే హక్కు మీకు లేదు: బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు

## ....బాదేపల్లి పులిరాజ్ గౌడ్



**చింతపల్లి జూలై 14(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో చూచీ రాతలు, విద్యాశాఖలో స్కాంలు జరిగాయని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడటం సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్ అన్నారు.చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో అవినీతి రహిత పరిపాలన చేస్తూ...అన్నీ వర్గాల సంక్షేమానికి పని చేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేస్తూ...గుణాత్మకమైన మార్పులు తీసుకవచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం గర్వకారణమన్నారు.ఏ రాష్ట్రంలో చూసిన అవినీతి ప్రజాస్వామ్యాన్ని కించపరిచే విధంగా పరిపాలన చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి ఆరోపణలుతిరిగి పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలన్నారు.

# 9వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె



**ఆత్మకూరు(ఎం), జూలై 14 (మనం న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు 9వ రోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ముందు మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఈ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మరియు అసెంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, కళ్యాణ్, రవీందర్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమార్, మాజీ మండలాధ్యక్షులు బండారు సత్యనారాయణ, బిజెపి యువ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అందరూ ఈ సమ్మె శిబిరానికి వచ్చి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివని, వీరి సేవలు వెలకట్టలేనివని, వీరిని పర్మినెంట్ చేసిన గాని అది కూడా వీరికి తక్కువే అని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరిగా ఉండటంను నిరసిస్తూ ఈ రాష్ట్ర ప్రభుత్వం తలలు వంచి మీ హక్కులను సాధించుకునే అంతవరకు సమ్మె విడవకుండా పట్టుదలతో మీరు మీ హక్కులను సాధించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ మీ హక్కులను సాధించుకునేంతవరకు బిజెపి మండల కమిటీ, రాష్ట్ర కమిటీ మీ తోడ్పాటుగా ఉండి మీకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పంది స్వామి, బోడ రామనర్సయ్య, భూషిపాక భాను, మండల అధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య, గౌరవాధ్యక్షులు సత్యపాల్, నోముల స్వామి, కార్యదర్శి ఇంద్రవెల్లి జ్ఞానేశ్వర్, కోశాధికారి, రేగటి శ్రీను, మందుల ఉప్పలమ్మ, మోత్కూర్ పద్మ, ఇంద్రాల చంద్రకళ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా ఉంటా: డాక్టర్ అంజి యాదవ్



**అనంతగిరి జూలై 14 (మనం న్యూస్) :** కోదాడ నియోజకవర్గ పేద ప్రజలకు అండగా ఉంటానని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో మన ఊరుకు మన వాడకు మన గడపకు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గొండ్రియాల కొత్తగూడెం గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ అక్క అన్న తమ్ముడు చెల్లి అంటూ పలకరించు కుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో నూతన రాజకీయ శకానికి నాంది పలకడానికి యువత ముందుకు రావాలని అన్నారు. రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గంలో కొత్త తరాన్ని మరియు యువతని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ వారి యొక్క సాధక బాధలు తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశినేని రాజశేఖర్ నాయుడు,తోట కమలాకర్,కత్తిమాల వెంకన్న,కొమేర లింగయ్య ,మోహన్, ఆంగోత్ కిషన్ నాయక్,మొక్క రమేష్,అప్పారావు,శ్రీనివాస్ యాదవ్, చింతకుంట సతీష్,జగ్గని బాబురావు ,ముత్యాలరావు, బాపనయ్య,బుచ్చి రాములు,తిరపయ్య,రవి,కోటి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ పునర్నిర్మాణానికి సహకరించాలి

### ఎంపీపీ భగవాన్ నాయక్

**నాగార్జునసాగర్, జూలై 14 (మనం న్యూస్)** : నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో శుక్రవారంనాడు స్థానిక బంజారా నాయకులతో కలిసి బంజారా భవన్ ను సందర్శించి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో 1997 సం,,లో స్వర్గీయ రాగ్య నాయక్,లచ్చిరాం నాయక్ నాయకత్వంలో మీటింగ్ ను నిర్వహించి సాగర్ నియోజక వర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారనే ఉద్దేశ్యంతో సుదూర ప్రాంతాల నుండి వైద్యం మరియు వివిధ పనులకు వస్తుంటారని వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఆలోచించి అప్పట్లో బంజారా భవనాన్ని నెలకొల్ప డం జరిగిందని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు బంజారా భవన్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బంజారా భవన్ పునర్నిర్మాణా నికి స్థానిక కౌన్సిలర్ మంగత నాయక్ మరియు ఏ.ఐ.బి.ఎస్ పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్ చొరవతీసుకొని రాజకీయ నాయకులు,మేధావులు,ఉద్యోగస్తులు,వ్యాపార వేత్తల నుండి విరాళాలు సేకరించి పునర్నిర్మాణాన్నీ చేపట్టాలని అన్నారు.చేయి,చేయి కలిపి బంజారా భవన్ పునర్నిర్మాణానికి సహకరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమౌళి నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ చందు నాయక్,ఎస్ టి యూత్ అర్జున్ నాయక్,దినేష్ నాయక్,దేశ నాయక్,శీను నాయక్,లాలూ నాయక్,స్వామి నాయక్ మరియు గిరిజన మహిళ సోదరీ సోదర మణులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ ను నియమించిన కస్తూరి ఫౌండేషన్




**చండూరు, జూలై 14 (మనం న్యూస్ ) :** చండూర్ మండలం ఇడికూడ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 3.5 లక్ష్యల వ్యయంతో పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టి భవనానికి రంగులు,బొమ్మలు వేసి,బోర్ మోటార్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞలతో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ గారిని పాఠశాలలో ఘనంగా సన్మానించడమైనది ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో వాలంటీర్ ఏర్పాటు చేయాలనీ కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి నేడు బీఈడీ విద్యార్హత కలిగిన ఇరిగి సంధ్య గారిని పాఠశాలలో వాలంటీర్ గా పాఠశాల సిబ్బంది నియమించుకోవడం జరిగింది. వాలంటీర్ వేతనాన్ని పూర్తిగా ఫౌండేషన్ చెల్లిస్తుందని తెలియజేయడమైనది.ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు, యువకులు కస్తూరి శ్రీ చరణ్ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు శ్రీ పిన్నింటి నరేందర్ రెడ్డి గారు,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ నరేష్ గారు,శ్రీ పంతంగి గిరి గౌడ్ గారు,శ్రీ పేసర్ల హరీష్ గారు,శ్రీ సీత రాజీవ్ గారు,శ్రీ నకిర కిరణ్ గారు,శ్రీ వర్కాల సైదులు గారు,శ్రీ నల్ల ముత్తయ్య గారు శ్రీ దామర సైదులు, గారు శ్రీ కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు రెతాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

కాల్చి మిదేస్తున్నాడు.కోమటిరెడ్డి అవరా నంబర్ 1. వ్యవసాయం అంటే కోమటిరెడ్డి కి తెలియదు. తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలు ప్రతిపక్షాలకు కనబటం లేదు.పొద్దున లేస్తే ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ పని.ప్రజలు సంతోషం గా ఉంటె కాంగ్రెస్ కు నచ్చడం లేదు.ఇంకా ఆరోపణలు చేయడం పద్ధతి కాదు.ఇఛ్ఛి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి. కోమటిరెడ్డికి మతిస్థిమితం లేదు.వీళ్ళ మాటలు ఎవ్వరు నమ్మరు.యాదాద్రి పవర్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతున్నది . అనుమతులు ఇవ్వడం లేదు.ఆఏఉఔ ద్వారానే యాదాద్రి పవర్ ప్లాంట్ కడుతున్నారు.ఆఏఉఔ సంస్థను సీఎం కేసీఆర్ బ్రతికించారు.కాంగ్రెస్ వస్తే వ్యవసాయం సర్వ నాశనం అవుతుంది. తెలంగాణ ఆగమాగం అవుతుంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఈ ప్రెస్ మీట్ లో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు.

## పల్లెర్ల ఉన్నత పాఠశాలలో టై, బెల్టు ,బ్యాడ్జీలా పంపిణీ



**ఆత్మకూరు(ఎం), జూలై 14 (మనం న్యూస్):** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం డి స్వామి అధ్యక్షతన విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాత సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అదేవిధంగా దాతను అభినందించారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పసుపుల స్వామి మాట్లాడుతూ గత సంవత్సరం ఎస్ఎస్సి లో మండలంలో నే మన పాఠశాల ప్రథమ స్థానంలో నిలిపినందుకు ప్రధానోపాధ్యాయులు మరియు స్టాఫ్ ను అభినందిస్తూ ఈ సంవత్సరం కూడా మన పాఠశాలను ప్రథమ స్థానంలో ఉండేటట్లు కృషి చేయాలని కోరారు. అనంతరం దాతకు పాఠశాల తరపున సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లోడి శ్రీహరి, కొమ్ముిరాజు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రాజకీయ ప్లీనరీని సక్సెస్ చేయాలి..!

**... బీసీ సీఎంలే లేరు..!     ...60 సీట్లను బీసీలకు కేటాయించాలి..!**

**...బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్**



**మిర్యాలగూడ, జూలై 14 (మనం న్యూస్) :** బీసీలకు రాజకీయ వాటా.. అసెంబ్లీలో ఆత్మ గౌరవం చాటుకునేందుకు హైదరాబాద్ ఎల్ బీ నగర్ కేబీఆర్ కన్వెషన్ లో ఈ నెల 15వ తేదీన నిర్వహించే బీసీ రాజకీయ ప్లీనరీని సక్సెస్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ డిక్లరేషన్ పేరిట మీటింగ్ లు పెట్టి బీసీలకు సంక్షేమ పథకాలు, గొర్రెలు, బర్రెలు ఇస్తామని చెబుతున్నారే తప్ప జనాభా ప్రాతిపదికన సీట్లు ఇస్తామని చెప్పకపోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి ఏపీలో 24 సీఎంలు అయితే, నేటికీ బీసీలకు సీఎం ఛాన్స్ ఇవ్వలేదన్నారు. 16 డిమాండ్ల పై రూపొందించిన ఎజెండాపై చర్చ ఉంటుందన్నారు. ఆ డిమాండ్లను ఏకగ్రీవంగా తీర్మానం చేసి అన్ని రాజకీయ పార్టీలకు పంపుతామన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీ ఎజెండాతోనే ఉండేలా ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయేన నాగేశ్వరరావు యాదవ్, జయమ్మ,జానపాటి రవి,ఊరిబండి శ్రీనివాస్ యాదవ్,కుమ్మరికుంట్ల సుధాకర్, శంకర్ ఉన్నారు.

## అధికారులను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయాల మినరల్ ఫండ్ పక్కదారిః సంకినేని

**సూర్యాపేట టౌన్ జూలై 14 మనం న్యూస్ః** జిల్లాలో అభివృద్ధికి ఉపయోగించాల్సిన డిఎంఎఫ్‌టి ఫండ్‌ను కొంతమంది అధికారులను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయాల మినరల్ ఫండ్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పక్కదారి పట్టిస్తున్నాడని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా అభివృద్ధికోసం వాడుతున్నామంటు గొప్పలు చెప్పుకుని ఖజ నాకు గండి కొడుతున్నాడని, మంత్రి తన నియోజక వర్గ స్థాయి ఆటలపోటీలంటు ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించుకుంటున్నారని, దానికి నిదర్శనమే ఆటల పోటీలలో పిఈటీలను 144 మందిని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండలాలలో మంత్రి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. గత నెల 23 నుండి ఈనెల 18 వరకు ఈ ఆటల పోటీలకు డిప్యూటేషన్‌లో పిఈటీలు పని చేస్తున్నట్లు పేర్కోన్నారు. ఇది ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే క్రీడలు కావని తన సొంత అజెండాతో పబ్లిసీటి చేసుకునేందుకే క్రీడల పేరుతో ఆటల పోటీలకు తెరలేపడాని, అంతేకాకుండా ప్రభుత్వ ధనంతో తన చిత్ర పటం ఉన్న కిట్లను విద్యార్థులకు పంపిణి చేయడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా మంత్రికి వత్తాసు పలుతున్న ప్రభుత్వ అధికారులు బిఆర్ఎస్ కండువ కప్పుకోవాలని ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల నుండి వచ్చే ప్రజా ప్రతినిధులకు ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగించాల్సిన డిఎంఎఫ్‌టి ఫండ్‌ను అక్రమంగా వారికి లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మిస్తున్నారని ఆరోపించారు. 2021లో మంత్రి తల్లి సావిత్రమ్మ పేరుతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తాత్కలికంగా తాళ్లతో కట్టిన స్టేజీ కుప్పకూలడం వల్ల తీవ్ర గాయాలపాలనై వారికి ఇప్పటికి ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందలేదన్నారు. ఇతర పార్టీలలోని నాయకులను ప్రలోభపెట్టి బిఆర్ఎస్‌లోకి తీసుకోవడం వల్ల తనకు ఒరిగేదేమిలేదని, ఒక్కరు పోతే పది మంది తన వద్దకు వస్తారని పేర్కోన్నారు. మినరల్ ఫండ్ దుర్వినియోగం పై ముఖ్యమంత్రి, గవర్నర్‌కు లేఖ రాస్తానని అన్నారు. మంత్రి చుట్టు ఉన్నవారే ఈసారి జరుగబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ఓడిపోతారని చెబుతున్నారని అన్నారు. కోట్ల రూపాయల మినరల్ ఫండ్ దుర్వినియోగం పట్ల విచారణ జరిపించాలని కలెక్టర్‌ను భారతీయ జనతా పార్టీ డిమాండ్‌చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సలిగంటి వీరేంద్ర, కర్నాటి కిషన్, ధనుంజయ్ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.



## పంచాయితీకార్మికులకు సంఘీభావం



**పెన్‌పహాడ్ జూలై 14 మనం న్యూస్ః**
గత 9 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులకు శుక్రవారం బాజాప రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు దీక్షలో పాల్గోని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కార్మికుల న్యాయ మైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేసిన పంచాయితీ కార్మికులకు సిఎం కేసిఆర్ ఇచ్చే గౌరవం ఇదేనాఅని ప్రశ్నించారు. ఈ కార్యకరమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు పోకల వెంకటేశ్వర్లు, నాయకులు పోకల రాములు, సలిగంటి వీరేంద్ర వెంకన్న పాల్గోన్నారు.

## బస్ పాసులను అందజేసిన చైర్ పర్సన్



**తిరుమలగిరి జూలై 14 మనం న్యూస్ః** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వందమంది నిరుపేద విద్యార్థులకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి తన సొంత ఖర్చుతో శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, గ్రామ బస్ అధికారి అనంతుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## వక్ఫ్ ఆస్తుల జోలికి వస్తే సహించేది లేదు



**హుజూర్‌నగర్, జూలై 14, మనంన్యూస్ః** పట్టణ కేంద్రంలోని ఉస్మానియా మస్జీద్‌లో శుక్రవారం జాయింట్ యాక్షన్‌కమిటీ సభ్యులు నిర్వహించిన అత్యవసర సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే ముస్లీం వక్ఫ్ ఆస్తులలో జోక్యం చేసుకుంటూ పెత్తనం చెలాయించడంపై మండిపడ్డారు. తప్పుడు పత్రాలు సృష్టించి వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టడానికి ప్రయత్నిస్తున్న ఉస్మానియా మస్జీద్ కాంప్లెక్స్‌లోని 5వ నెంబర్ దుకాణ కిరాయిదారులు దామెర్ల భూలక్ష్మీ పై క్రిమినల్ కేసు నమోదు చేసి అట్టి దుకాణాన్ని వక్ఫ్‌బోర్డు స్వాధీనం చేసుకుని నోటిఫికేషన్ ద్వారా నిబంధనలు ప్రకారం అర్హులైన ముస్లీంలకు కేటాయించాలని ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మాణం చేయడం జరిగింది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నేటి వరకు ముస్లీంలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తుల జోలికి రావొద్దని ఉస్మానియా మసీద్ వక్ఫ్ కాంప్లెక్స్‌లోని 5వ నెంబర్ దుకాణాదారుని పేరును అక్రమ మార్పిడికి సిద్ధపడి వక్ఫ్ ఆస్తులు అక్రమించడానికి రంగం సిద్ధం చేసిన వారికి వత్తాను పలుకుతూ వక్ఫ్‌బోర్డు నిబంధనలు తెలియకుండా రికమండేషన్ లెటర్ ఇవ్వడాన్ని వారు తప్పుపడుతూ తీవ్రంగా ఖండించారు. ముస్లీం మైనార్టీల ఆస్తులు, వక్ఫ్‌బోర్డు భూములు కబ్జా చేసేవారిపై పోరాటానికి నియోజకవర్గ ముస్లీంలందరూ ఏకమై తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



**తిరుమల గిరి జూలై 14 మనం న్యూస్ః** ప్రభుత్వం దళితులను ఇచ్చిన హామిలను అమలుచేయకుండా అన్యాయం చేస్తుందని బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ఏర్పడక ముందు సిఎం కేసిఆర్ రాష్ట్రానికి మొదటి సిఎంను దళితుడిని చేస్తానని, మూడెకరాల భూమిని సైతం ఇస్తానని చెప్పి మాట తప్పారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, ఎస్సీ మోర్చ అధ్యక్షుడు సోమయ్య, అంజయ్య, దీనదయాల్, బంగారు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, సోమిరెడ్డి, వీరన్న తదితరులు పాల్గోన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల రిలేనిరాహార దీక్షలు

**హుజూర్‌నగర్,జూలై14,మనంన్యూస్ః**
గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయితీ కార్మికుల సంఘం నాయకులు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శుక్రవారంకు 9వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపం చాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన



**తిరుమలగిరి, జూలై14(మనం న్యూస్)ః** మండల పరిధిలోని జలాల్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగ, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో చిన్న చిన్న పాత్రలో నీరు నిల్వ ఉండడం వలన అందులో దోమల స్థావరాన్ని ఏర్పచుకొని మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా, బోధన శ్యాధి , మెదడువాపు వంటి హాని కలిగించే వ్యాధులు వస్తాయని చెప్పారు. వారానికి ఒక మన పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని తెలిపారు. నీరు కలుషితం కావడం వలన కలుషితమైన ఆహారం పదార్థాలు తినడం వలన టైపాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కామేర్లు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తదుపరి మార్పు సొసైటి ఆధ్వర్యంలో లింగ వివక్షత, బ్యాల వివాహాల వల్ల జరిగే అనార్ధల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్, పాఠశాల హెచ్‌ఎం అశోక్, సూపర్‌వైజర్ రామచంద్ర, స్వరూప, ఆశకార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ బృందాల తనిఖీలు

**జాజిరెడ్డిగూడెం,**

**జూలై14(మనం న్యూస్)ః**
జాజిరెడ్డిగూడెం మండలంలో శుక్రవారం 16 విద్యుత్ టీంలు అన్ని గ్రామాలలో 492 సర్వీస్‌లను చెక్ చేశారు. ఈసందర్భంగా 72కేసులు నమోదు అయ్యాయని నాగారం ఏడీఈ అరుణ్‌కాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా విద్యుత్ కనెక్షన్ నిర్మించుకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, సబ్ ఇంజనీర్ గిరిబాబు, ఏడీఈలు రాములునాయక్, శ్రీనివాసరావు, ఏఈలు రవి, తేజస్వీ, రమాదేవి ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఆత్మకూరు(ఎం), జూలై 14 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా యువ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యల కుమార స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో భాగంగా 9వ రోజు దీక్ష నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుంది తప్ప వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతన చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుని కుటుంబానికి ఈ ఎఫ్ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనునిత్యం వీధులన్నీ శుభ్రం చేస్తూ పలు విధాలుగా చాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడల శ్రీనివాస్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశీనాథ్, నాయకులు ఇంద్రారెడ్డి, సత్యనారయణ, మండల ఉపాధ్యక్షులు నాగం సత్యనారయణ, పిక్క పరుశరాములు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు సోలిపురం నర్సింహా రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా,మండల, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్, జూలై14, మనంన్యూస్‌:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళకు ఓ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శుక్రవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారాసాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లెడ్‌డోనర్ టీచర్ మట్టపల్లి గోపిచంద్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు గోపిచంద్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## క్రమబద్ధీకరణ విషయంలో మధ్యవర్తులను నమ్మొద్దు



**నాగార్జునసాగర్, జూలై 14(మనం న్యూస్):** నాగార్జునసాగర్ వాస్తవ్యులు జీవో నెంబర్ 58 ,59 క్రింద దరఖాస్తు పెట్టుకున్న వాళ్ళు ఎవరినీ మధ్యవర్తులని నమ్మి మోసపోవద్దని పెద్దవూర తాసిల్దార్ ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకున్న వారందరి ఇళ్లకు వచ్చి పూర్తి వివరాలు సేకరించి మీరు ఇచ్చిన సమాచారాన్ని పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే పూర్తి వివరాలు ఆన్లైన్లో పొందుపరచబడతాయని తెలిపారు. ఎంక్వయిరీ టీమ్స్ మీ ఇంటి వద్దకే వచ్చి సమాచారం తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**నడిగూడెం, జూలై14(మనం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 9వ రోజు శుక్రవారం వారికి సంఘీబాగంలో బాగంగా ముఖ్య అతిథిగా కరివిరాల గ్రామ సర్పంచ్ గుర్రం నీలిమాగాంధీ మండల కేంద్రంలో పాల్గొని సంఘీవం తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాయలన్నారు. కనీస వేతనం రూ. 19500 చెల్లించాలి, జీవో నెం51 రద్దు చేసి 60వ జీవో అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 10లక్షల బీమా సౌకర్యం కలిగించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఆనంతరం ఉత్తమ్ యువసేన ఆధ్వర్యంలో కార్మికులకు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్, మహిళా నాయకురాలు వేపూరి తిరుపతమ్మ, గోపాలపురం గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల సోమయ్య, సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, సిబ్బంది నాగరాజు, వేణేష్, ఆరవింద్, విజయ్, వను, వంశీ, శ్రీకాంత్, శ్రీరామ్, మధు, బాను, మహేష్, నాయకులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణపై అవగాహన



**జాజిరెడ్డిగూడెం, జూలై14(మనం న్యూస్):** ఈనెల 20న నిర్వహించే జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం పై శుక్రవారం ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశకార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాములు, నివారణ కొరకు 1 నుండి 2సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర 2నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ 400మాత్రలు ఒకటి చొప్పున అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రంలో ఈమాత్రలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హర్షద్, సీహెచ్‌వో చరణ్, ఎంఈవో బాలునాయక్, సూపర్‌వైజర్ వెంకటరావమ్మ, పల్లెదావాఖానా డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

**జాజిరెడ్డిగూడెం, జూలై14(మనం న్యూస్):** అర్హులైన దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకులు శతకోటి వెంకన్న, దళిత మోర్చా మండల అధ్యక్షుడు తిమ్మడి లింగయ్యలు శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఎస్సీలందరికి డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలి, డప్పు కొట్టేవారికి చెప్పులు కుట్టే వారికి రూ. 5000/- పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కూర శంకర్ పాల్గొన్నారు.



## ముగిసిన జిజేఆర్ కప్ క్రీడలు



**పెన్ పహాడ్ జూలై 14 మనం న్యూస్:** రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తన సొంత ఖర్చుతో నిర్వహించే నియోజకవర్గ స్థాయి జగనన్న కప్ క్రీడల పోటీలు శుక్రవారంతో ముగిసిపోయాయని సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతిని తంగేళ్ల గూడెం గ్రామం, రెండో బహుమతిని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందినవారు గెలుపొందారని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై నర్సింగ్ వెంకన్న పాల్గొనిమాట్లాడారు. క్రీడలు మానసిక ఉత్సహాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారంరెడ్డి, ధర్మయ్య, రఫీ, రాధాకృష్ణ, శోభన్‌బాబు, నాగార్జున,గోపి తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అందజేయాలి



**తిరుమలగిరి జూలై 14 మనం న్యూస్:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే జరిగే సంకల్ప యాత్ర కరపత్రాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం, టిఎస్ సిపిఎస్ ఈయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్‌మెంట్ అయిన తర్వాత ఆసర పెన్షన్‌కంటే తక్కువగా నూతన పెన్షన్ వస్తుందని, ఇది చాలా అన్యాయమని పేర్కొన్నారు. ఇందులో రూ. 200 నుండి రూ. 2వేల వరకు మాత్రమే పెన్షన్ అందుతున్న వారి పరిస్థితి చాలా ధయనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఎంఎ హకీమ్, మండల విద్యాధికారి శాంతయ్య, ఆశోక్‌రెడ్డి, వీరన్న, వెంకన్న, జానయ్య, యాదగిరి, రవీందర్, ఎల్లయ్య, భాస్కర్, ఉపేంద్ర, రాజేశ్వరీ, మంగతాయమ్మ, నజ్మా, నీరజ, సత్యనారాయణ, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి జైవీర్‌రెడ్డి సంఘీభావం



**త్రిపురారం, జూలై 14 (మనం న్యూస్):**

త్రిపురారం మండలంలో రాష్ట్ర యువ నాయకులు కుందూరు జైవీర్ రెడ్డిపంచాయతీ సిబ్బందికి సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్ తో త్రిపురారం మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెకు మద్దతు.. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి అలంపల్లి జానయ్య, డిసిసి ప్రతినిధి అమరేందర్ రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ టౄు హుస్సేన్, రాగడప ఎంపీటీసీ అనిల్, పెద్దదేవులపల్లి ఉపసర్పంచ్ సైదులు ఎస్టీ సెల్ వెంకట్, రామ్ నాయక్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.